# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 25 నవంబరు, 2025 | పేజీలు : 08


## బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీక రించిన ఫిర్యాదురలు విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్ 44, ఇంజనీరింగ్ 23, రెవెన్యూ 84, హెల్త్ శానిటేషన్ 08, నీటి సరఫరా 04, హార్టికల్చర్ 02, మొత్తం 89గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, సిహెచ్‌ఓ రమేష్, డిఎఫ్‌ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడే కర్, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్న రాణి, సమ్మయ్య, హెచ్‌ఓ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

### ఇందిరమ్మ చీరలు పంపిణీలో మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/రేగొండ :** కొత్త పల్లి గోరి జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కొత్త పల్లి గోరి మండలం లో రాష్ట్ర శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హాజరై ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులు గా భూపాల పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఉండగా ముఖ్య అతిథులు గా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ నాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం నివాస స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అని అన్నారు. బేటీ బచావో బేటి పాడావో అనే నినాదం తో ముందుకు వెళ్లి నా ఇద్రమ్మ మహిళా లను ఇందిరా మహిళా శక్తి మార్చిందనీ అన్నారు. మహిళా ల కోసం ప్రతి మండలానికి ఒక్క బస్సు, వడ్డీ లేని ఋణం, సమాఖ్య సంఘాలు, 3500 కోట్ల రూపాయలు, ఎగ గొట్ట రాని అని పోయిన ప్రభుత్వం, అభయ అస్తాం 1800 కోట్లు రూపాయలు వాడుకున్నారు. ఆలా అబద్దాలు చెప్పి ప్రజల సొమ్ము ను కా జే శారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పకుండా నేర వేరుస్తా మని అన్నారు మహిళా లకు 40 కోట్లు రూపాయల ప్రమాద భీమా ను ఇస్తున్నామని మహిళా సంగం వారికి లోను తీసుకో నీ మరణించిన వారికీ 250 కోట్లు, మాపి, చేయడం జరుగుతుందని మహిళా సంఘం గిరిజన మహిళా సంఘాల లా వారికీ ఇప్పపువ్వు లడ్డు, మోతుకు ఆకుతో ఇస్తారు ఆకులు, ఇందిరా మహిళా క్యాంటిన్ లు పెట్టు కోవ డానికి , 27 వేల కోట్లు ఋణం ఇచ్చాము. రాష్ట్రాం లో 67 లక్షల మహిళా సంఘాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నారు. నియోజకవర్గం నికి 3500 ఇద్రమ్మ ఇండ్లు ఇచ్చమని కొత్త గా బాలల సంఘం లు ఏర్పాటు చేస్తున్నాం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమం లో రేగొండ, గోరి కొత్త పల్లి మండలాల అధికారులు, నాయకులు మహిళా లు ప్రజలు పాల్గొన్నారు.



### ప్రతి మహిళకీ ఇందిరమ్మ
# చీరల పంపిణీ: కలెక్టర్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ప్రతి మహిళకి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చీర అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ రిజ్వాన్ మండలంలో పలు తనిఖీలను నిర్వహించి ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నర్సాపూర్ గ్రామ పంచాయితి పరిధిలో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించి ప్రతి మహిళకి చీరని అందించాలని పంచాయితి సెక్రటరీకి సూచించారు.అనంతరం అబ్దుల్ నాగారంలో ఏర్పాటుచేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆ తరువాత అదే గ్రామ పంచాయితీలో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కేజీబీవీని సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ మైపాల్‌రెడ్డి, ఎంపీడీవో లావణ్య, ఎంపీవో, పాల్గొన్నారు.



### మహిళలను కోటీశ్వరులను
# చేయడమే ప్రభుత్వ లక్ష్యం




**ప్రజాపక్షం/గణపురం:** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు యజమానులను చేయడం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు రూ.2,88,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి అని అన్నారు. అదే విధంగా, రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారం కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు రక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నిరాహార దీక్షకు సీపీఐ సంపూర్ణ మద్దతు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టులు తలపెట్టిన మూడవ రోజు నిరాహార దీక్షకు సిపిఐ పార్టీ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 37 మంది జర్నలిస్టులకు మైలారం వద్ద ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందని, ఈ ప్రభుత్వం ఆ స్థలాలను ప్రభుత్వ విద్యా సంస్థలకు కేటాయిస్తున్నామని, జర్నలిస్టులకు వేరే చోట చూపిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు జర్నలిస్టులకు స్థలాలను కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో సైతం పాల్గొనీ మద్దతు తెలుపామని ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, రాజేష్, రాజయ్య పాల్గొన్నారు.

## బుర్ర రమేష్ గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి హైదరాబాద్ సన్ సిటీలో బుర్ర రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించడం షార్ట్ సర్క్యూట్ అట్టి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 3 లాప్టాప్ కాలిపోయిన విషయం తెలుసుకొని వారి అబ్బాయికి, లాప్టాప్ ను అందజేశారు. మధుసూదనాచారి మాట్లాడుతూ, బుర్ర రమేష్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో గందరగోళం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** 2019 నాటి పద్ధతిలోనే రిజర్వేషన్లు అంటూ చెప్పి ప్రభుత్వం పాటించడం లేదని, పాత రిజర్వేషన్లపై కొత్త ఎన్నికల సన్నాహాలు ఏమిటని బిసి నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మహాలక్ష్మి వెంకట నర్సయ్య అన్నారు. సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం నందు బిసి సెల్ మండలాధ్యక్షుడు కోరే సుధాకర్ కురుమ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బత్తిని శ్రీనివాస్‌గౌడ్ మహాలక్ష్మి వెంకటనర్సయ్య హాజరై మాట్లాడుతూ 2025 సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను పంచాయతీరాజ్ శాఖ 2019లో జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 10, 11, 12, 13 ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఉమెన్ రిజర్వేషన్ల ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించారు. జీవో నెంబర్ 46 సంబంధిత అంశం వరుసగా రెండుసార్లు అనే నిబంధనను సవరణ పెండింగ్‌లో ఉంది కావున పాత 2019 రోస్టర్ విధానంలో ఎన్నికలకు వెళ్తుందన్నారు. 2025 ఎన్నికలలో కూడా అదే రోస్టర్‌ను మార్చకుండా ఉపయోగించుతున్నారని, కోర్టుల సూచనల ప్రకారం రిజర్వేషన్లు శాస్త్రీయంగా చేయాల్సి ఉండగా బిసి రిజర్వేషన్లు సేకరించిన డాటా సర్వే పూర్తి కాలేదని, గవర్నర్ ఆమోదానికి పంపిన రెండుసార్లు ఆర్డినెన్స్ అమలుకు నోచుకోలేదన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చినటువంటి 42 శాతం బిసిల రిజర్వేషన్ అమలు చేయకుండానే ఎన్నికలకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి బిసిలు స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లెపు శ్రీను, బందారపు శ్రీనివాస్ గౌడ్, ఉప్పు రాజు, సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్ యాదవ్ భూషబోయిన రాజు యాదవ్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రాము, నరేష్, ఎల్లయ్య, యాదగిరి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనదే



**ప్రజాపక్షం/పరకాల :** వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 150 కేంద్రాల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకల్లో భాగంగా సోమవారం పరకాల నియోజకవర్గంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి స్కూల్ విద్యార్థులతో బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యార్థులు, నాయకులతో కలిసి వందేమాతరంను పూర్తి ఆరు చరణాలను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదంలా నిలిచింది వందేమాతర గీతం అని, బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చిందని, బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయపెట్టిందని, భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల పాల్జేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్,ఆర్ పి జయంతి లాల్,చందుపట్ల రాజేందర్రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి,ఎర్రం రామన్న, మేకల రాజవీరు, ప్రధాన కార్యదర్శిలు సంఘ పురుషోత్తం,పాలకుర్తి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పేర్లతో ఒక స్కూల్ నడపొచ్చా.. చర్యలు తీసుకోరా..?




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కి రెండు పేర్లతో ఒకే పాఠశాలను నిర్వహిస్తున్నారని సోమవారం సమాచారం ఇవ్వడం జరిగింది.దీనికి స్పందించిన ఎంఈఓ సీఆర్పీ నీ రెండు పేర్లతో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ఇన్స్పెక్షన్ చేయించి రెండు పేర్లతో పాఠశాల నడుస్తున్నట్టుగా గుర్తించారు. అనంతరం ఆ పాఠశాల మీద చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఆర్పీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నగరం నడిబొడ్డున రెండు పేర్లతో ప్రైవేట్ పాఠశాలను నిర్వహిస్తుంటే ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదు అంటే ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేట్ పాఠశాలలకు ఏ స్థాయిలో సహకరిస్తుందో అర్థమవుతుందని, తక్షణమే హనుమకొండ లో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాల తక్షణమే సీజ్ చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్ యు), గడ్డం నాగార్జున (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్), మాస్ సావిత్రి (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్), రాచకొండ రంజిత్ (పి.డి.ఎస్.యు), శ్రీపతి వినయ్ (ఏఐఎస్ఎఫ్) జస్వంత్ (ఎస్ఎఫ్ఐ), పి.అనూష (పిడిఎస్.యు) తదితరులు పాల్గొన్నారు.

## బిసి సామాజిక వర్గానికి అన్యాయం చేస్తే సహించేదిలేదు



**ప్రజాపక్షం/వేలేరు :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకోసం ఆదివారం వెలువడిన రిజర్వేషన్లు వేలేరు మండలంలోని 12 గ్రామపంచాయితీలుండగా 1,బండతండ ఎస్‌టి మహిళ,2,చింతలతండ ఎస్‌టి మహిళ, 3గొల్లకిష్టంపల్లి బిసి జనరల్,4,గుండ్లసాగర్ ఎస్‌సి మహిళ,5,కమ్మరిపేట జనరల్,6,లోక్యతండ ఎస్‌టి జనరల్,7,మద్దెలగూడెం ఎస్‌సి జనరల్,8,మల్లికుదుర్ల బిసి మహిళ,9,పీచర జనరల్ మహిళ,10,శాలపల్లి జనరల్,11,సోడషపల్లి జనరల్ మహిళ,12,వేలేరు జనరల్‌కు స్థానాలకు అవకాశం కల్పించారు కానీ బిసి సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని వేలేరు మండలకేంద్రానికి చెందిన రైటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు,బిసి కాలని ప్రెసిడెంట్ మొగిళిచెర్ల సుదర్శన్ ,కాంగ్రెస్ పార్టీ మాజీగ్రామశాఖ అధ్యక్షుడు జుర్రు సంపత్ ఇరువురు ఒకసంయుక్త ప్రకటనలో తెలిపారు,ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ వేలేరు మండలంలోని పన్నెండు గ్రామపంచాయితీలు ఉండగా బిసి సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని పన్నెడు గ్రామాలలో అత్యధికంగా జనరల్ క్యాటగిరి వాల్లకే కెటాయించడం బిసి సామాజిక వర్గాన్ని అణచి వేచినట్టుగానే ఉందని ప్రభుత్వాన్ని ఎద్దేవాచేశారు,బిసి సామాజిక వర్గానికి 1 జనరల్ 1మహిళా ఇవ్వడం సరైంది కాదని మండలంలో బిసి సామాజిక వర్గంలో అత్యధిక జనాభ ఉంది కనుక బిసి సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకొని జనాభా రీత్య రిజర్వేషన్లు సరిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## 27వ తేదీన కొబ్బరికాయల వేలం పాట, హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలం లోని జీడికల్ గ్రామం లోని గల, ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన, శ్రీ వీరాచల జీడికంటి రామచంద్రస్వామి దేవాలయంలో, ఈనెల 27వ తేదీన, గురువారం, రోజున, ఆలయ ప్రాంగణంలో, ఉదయం 11 గంటలకు, కొబ్బరికాయల వేలంపాట, బ్రహ్మోత్సవాలలో ఏర్పాటుచేసిన, హుండీలను, ఉదయం 11:30 కు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడని, దేవాలయ అధికారి, వంశీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి ఆలయ అభివృద్ధి ధర్మకర్తలు, హాజరుకావాలని వారు అన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రేవంత్ ప్రభుత్వ లక్ష్యమని ఈ దిశగా మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు అన్నారు. పలు వ్యాపార రంగాల్లో మెలుకువల కోసం స్వయం సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా వారిని కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాజబాపు అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు బన్సోడ రాణీబాయి, బందెల సత్తెమ్మ,మాజీ ఆలయ ధర్మకర్త గందెసిరి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు, ఏపిఎం రాజన్న, సిసి శశికాంత్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వీఓ అధ్యక్షులు లక్ష్మీ, పార్వతి తదితర స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## బుర్ర రమేష్ గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ మధుసూదనా చారి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రందాలయ సంస్థ మాజీ చైర్మెన్ బుర్ర రమేష్ గౌడ్ ఇల్లు విద్యుత్ షాక్‌తో దగ్దమవ్వడంతో విశయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ మదుసూదనాచారి హైదరాబాద్ సన్‌సిటీలో బుర్ర రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులను రామర్శించారు.అనంతరం వివరాలను అడిగి తెలుసుకున్నారు.షాట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇంట్లో రమేష్ గౌడ్ కుమారుని లాల్‌ట్యాప్ దగ్ధమైన విషయాన్ని గమనించి ల్యాప్‌టాప్ అందించారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాళేశ్వరం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రామగుండం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాళేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా షేక్ వలిహైదర్, ప్రధానకార్యదర్శిగా రేవెల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా కీర్తి శ్రవణ్, నాగుల సంతోష్, సంయుక్త కార్యదర్శులుగా ఇనుముల సదువలి, కార్యవర్గ సభ్యులుగా కామిడి భాస్కర్ రెడ్డి, ఆరుట్ల భాస్కర్, ఆరవెల్లి సంపత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం, ప్రెస్ క్లబ్ సభ్యులు వేల్పుల వెంకటేష్, పానెం సంతోష్, నీలం శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. సోమవార మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, రైతు సంఘం చట్టాలపై కలెక్టరేట్ ఎదుట ధర్నాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలు నాలుగింటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని లేదంటే కార్మికులు, రైతుసంఘాలు, సీఐటీయూ సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## డిసిసి నూతన అధ్యక్షురాలుకి శుభాకాంక్షల వెల్లువ

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ డిసిసి నూతన అధ్యక్షురాలుగా ఎంపికైన లకావత్ ధన్వంతికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఊహించని విధంగా లకావత్ ధన్వంతిని అధిష్టానం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షురాలుగా నియమించింది. మాజీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పాటు కంచె రాములు, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర, ఆర్‌టిఎ మెంబర్ అభిగౌడ్, మేడ శ్రీనివాస్, ఉడుత రవియాదవ్, లొక్కుంట్ల ప్రవీన్ ఇలా అనేక మంది మంది కాంగ్రెస్ నాయకులు ధన్వంతి డాక్టర్ లక్ష్మీ నారాయణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయడంతో పాటు పార్టీ నాయకులు అందరు కలిసి పనిచేసేలా కృషి చేస్తానన్నారు. భేషజాలకు పోకుండా పార్టీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.

## ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ ఎడిఇగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రఘునాథపల్లి ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ ఏడీఈగా పి సుధాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో నర్మెట ఏఈగా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌పై రఘునాథపల్లి సబ్ డివిజన్ ఏడీఈగా విధులలో చేరడం జరిగింది. నూతనంగా ఏడీఈగా విధులలో చేరిన సుధాకర్‌ను ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏడీఈ అనిల్ కుమార్, రఘునాథపల్లి, ఖిలాషాపురం ఏఈలు రాహుల్, సబ్ ఇంజనీర్ శ్రీధర్, రవీందర్, ఫోర్ మెన్ ఈర్య నాయక్, రాజు, పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలోని తొండ్యాల లక్ష్మీపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులైన పోదెం రవీందర్ తండ్రి పాపయ్య దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య హాజరై పాపయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేసారు వెరి వెంట మండల అధ్యక్షుడు రావుల జానకిరావు పాకనాటి వెంకటరెడ్డి, మల్లెల రాంబాబు, మాజీ మండల అధ్యక్షులు యర్రంగారి వీరన్ కుమార్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల రామకి బొల్లి కొండ సాంబయ్య, బడే జగన్మోహన్ సుధాకర్ పాల్గొన్నారు.

## కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సింధు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కుర్చపల్లి గ్రామానికి చెందిన తోకల అశోక్ కూతురు సింధు ఇటీవల హైదరాబాద్ మియాపూర్‌లో జరిగిన కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతి కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఆమెను ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 26వ తేదీన హర్యానా రాష్ట్రంలో జరిగే కబడ్డీ పోటీలో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా సింధును జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, గ్రామ మాజీ సర్పంచ్ తోటకూరి రమేష్ యాదవ్‌తోపాటు గ్రామస్తులు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో కబడ్డీ క్రీడలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే మూసి వేయాలి



**ప్రజాపక్షం/వరంగల్:** ప్రభుత్వ నిబంధనలకు పాటించని ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే మూసి వేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్, ఏఐఎస్‌బి, పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏఓ విష్ణు ప్రసాద్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యారో ప్రశాంత్, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అర్జున్, ఎఐఎస్‌బి జిల్లా ఇంచార్జ్ సూర్య, ఎఐఎఫ్‌డిఎస్ రాజు, పిడిఎస్‌యూ నరేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారధి, రాకేష్, ప్రశాంత్‌లు మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించకుండా, ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ, అనుమతులు పొందిన పత్రాల ప్రకారం కాకుండా స్కూల్ బోర్డులపై ఐఐటి, నీట్, డి.జి, ఒలంపియాడ్, ఇటెక్నో, స్మార్ట్, ఇంటర్నేషనల్, పబ్లిక్, ప్రైమ్ లాంటి తోక పేర్లు తగిలించుకొని పాఠశాలలు నడుపుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రతి సంవత్సరం 10 నుండి 15 శాతం ఫీజులను ఎఫ్.ఆర్.సి తో సంబంధం లేకుండా ఇష్ట రీతిలో ఫీజులు పెంచుకుంటూ అడ్మిషన్, పరీక్ష, కంప్యూటర్, లైబ్రరీ, స్పోర్ట్స్, డెవలప్‌మెంట్, లాంటి రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారు. ఇట్టి పాఠశాలలపై తక్షణమే ఎంక్వైరీ చేసి, వాటి అనుమతులు రద్దు చేసి, ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ నిర్వహిస్తున్న పాఠశాలలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని, ఆ యాజమాన్యాలపై క్రిమినల్, చీటింగ్ కేసులను నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## పాలకులను ప్రశ్నిస్తేనే ప్రజాస్వామ్యం మనుగడలో

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలంలోని ఏ కెవిఆర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథి గా విచ్చేసినటువంటి నాగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విశిష్టత, హక్కులు బాధ్యతలు రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై విద్యార్థులతో చర్చిస్తూ నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్య వైపు ప్రయాణించాలని అన్నారు. విద్యావేత్తలుగా ఎదగాలని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకోవాలని అంతేకాకుండా ఇతరులకు సైతం అవగాహన చేసే విధంగా ఉండాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ పాలకులను ప్రశ్నిస్తేనే ప్రజాస్వామ్యం మనలో ఉంటుందని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ మేధావిగా కొనియాడారు మహనీయుల యొక్క ఆలోచన విధానాలను,వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ ద్యాగాల సారయ్య మాట్లాడుతూ మానవ శరీరంలో గుండె ఎంత ముఖ్యమో భారత రాజ్యాంగం కూడా భారతదేశానికి అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, ఏ కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తూముల సదానందం,మంచు ఐలయ్య, గాండ్ల పద్మ, రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి,తాళ్లపల్లి ఆశీర్వాదం,లక్ష్మణ్ గౌడ్, వేముల జగదీష్, నాగిళ్ల సారయ్య, నాగిళ్ల చందర్,నాగిళ్ల శ్రీకాంత్, సిద్దమల్ల రమేష్, ఎదలాపురం తిరుపతి, పెట్టెం కుమారస్వామి, ఒగ్గె శేఖర్,సిద్దమల్ల శ్రీనివాస్, పోతునూరి సత్యనారాయణ, గొర్రె తామస్, తాళ్లపల్లి ఐలయ్య, తాడూరి చిరంజీవి, బుసమల్ల రాజు, రేణికుంట్ల ప్రసాద్,మ్యాక స్వామి,అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ రైతుకు అరుదైన గుండె శస్త్రచికిత్స



**ప్రజాపక్షం/హనుమకొండ:** మృత్యువు అంచుల వరకు వెళ్లిన వరంగల్‌కు చెందిన రోగి భద్రుకు యశోద హాస్పిటల్స్ (సికింద్రాబాద్)కు చెందిన ప్రఖ్యాత సీటీసీఎస్ సర్జన్ డాక్టర్ విశాల్ బృందం అరుదైన, అత్యంత సంక్లిష్టమైన గుండె శస్త్రచికిత్స చేసి కొత్త జీవితాన్ని ప్రసాదించింది. శస్త్రచికిత్స విజయవంతం కావడంతో ఒకప్పుడు మంచం నుంచి కదలలేని స్థితిలో ఉన్న భద్రు, ఇప్పుడు ఉల్లాసంగా తన వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన భద్రు తీవ్రంగా శ్వాస ఆడకపోవడం, పల్పిటేషన్ వంటి గుండె వైఫల్య లక్షణాలతో డాక్టర్ విశాల్‌ను సంప్రదించారు. అతని పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందంటే, అతను బాత్రూమ్‌కు కూడా వెళ్లలేని స్థితిలో ఉన్నాడు. గుండె స్కాన్, ఎంఆర్ఐ వంటి అత్యాధునిక పరీక్షలలో డాక్టర్ విశాల్ బృందం ఒక అరుదైన, ప్రమాదకరమైన సమస్యను గుర్తించింది. బృహద్ధమని కవాటం (అటిక్ వాల్వ్) లీక్ వడం, గుండె కండరాలలోకి బృహద్ధమని చీలిపోవం జరిగింది. యశోద హాస్పిటల్స్ (సికింద్రాబాద్) గుండె, ఊపిరితిత్తుల మార్పిడి వంటి సంక్లిష్టమైన చికిత్సలలో కూడా మంచి ఫలితాలను అందిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## హలో కళాకారులారా... చలో కరీంనగర్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** ఈ నెల 28న కరీంనగర్‌లోని కళాభారతిలో జరగనున్న తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య పిలుపునిచ్చారు. ముల్కనూరులో అంబేద్కర్ కూడలి వద్ద రాష్ట్ర గవర్నర్ చేత సిల్వర్ గోల్డ్ అవార్డు పొందిన ప్రముఖ సంఘ సేవకుడు వలస సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్న జానపద కళాకారుల సంఖ్య ఎంతో ఎక్కువగా ఉన్నందున వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా–సాంస్కృతిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్లు అందించాలని, బోనాలు, బతుకమ్మ వంటి రాష్ట్ర పండుగల సమయంలో స్థానిక కళాకారులకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఇంటెలెక్చన్ ఫోరం కోఆర్డినేటర్ డాక్టర్ ఎదులాపురం తిరుపతి, బాలల హక్కుల ప్రజా వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బైరి చంద్రశేఖర్, ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షురాలు గొల్లెన బాలమని, తాళ్లపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 28న గీతన్నల రణభేరి 4వ రాష్ట్ర మహాసభలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హలో గీతన్న చలో సూర్యాపేట ఈనెల 28న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు కోరారు.జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షుడు పూదరి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు బుర్ర సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి, మండల ఉపాధ్యక్షులు వల్లాల రాజమౌళి, మండల కార్యదర్శి గోపగోని సుమన్, కార్యవర్గ సభ్యుడు నల్ల గోని కనకయ్య ఆధ్వర్యంలో కొత్తకొండ గ్రామ సొసైటీ అధ్యక్షులు మొగలవైన కిష్టయ్య, కార్యదర్శి కోతి రవి, సింగం సమ్మయ్య ఆధ్వర్యంలో ఈనెల 28న తలపెట్టిన కల్లుగీత కార్మిక రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గీతా కార్మికులు కోరారు

## పబ్లిక్ రోడ్డును ఆక్రమించడంపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కాజీపేట :** తాగునీటి సంపు తవ్వడం, రక్షణ గోడ నిర్మించడం ద్వారా పబ్లిక్ రోడ్డును అనధికారికంగా ఆక్రమించడంపై కాలనీ వాసులు వరంగల్ నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేశారు. 62వ డివిజన్‌లోని కాజీపేట రెహమత్ నగర్ సెయింట్ జాన్ హై స్కూల్ ఎదురుగా ఉన్న పబ్లిక్ రోడ్డులో అనధికారిక ఆక్రమణ జరిగింది. సాహెబ్ హుస్సేన్ అనే వ్యక్తి ప్రభుత్వ రహదారిపై తాగునీటి సంపును తవ్వి, చెట్లను నాటి, వాటి చుట్టూ ఇటుకలతో రక్షణ గోడను నిర్మించారు. దీనివల్ల వాహనాలు, పాదాచారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థుల స్వేచ్ఛా సంచారానికి అంతరాయం కలుగుతోందని వారు పేర్కొన్నారు. ఈ ఆక్రమణ కారణంగా సాధారణ ప్రజలకు, ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే పిల్లలకు, వృద్ధులకు, అత్యవసర వాహనాలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ఎందుకంటే ఇది ఉపయోగపడే రహదారి స్థలాన్ని ఇరుకుగా మార్చి, భద్రతా ప్రమాదాన్ని సృష్టిస్తున్నదని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై మీ తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు అధికారులను కోరారు.

## డిఇఇగా బాధ్యతలు స్వీకరించిన బక్క దానయ్య

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హనుమకొండ రూరల్ డివిజన్ ఏడీఈగా పనిచేస్తూ పదోన్నతి పొంది వరంగల్ రూరల్ డివిజనల్ ఇంజనీరుగా బక్క దానయ్య సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఈ బక్క దానయ్య మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించుటకు కృషి చేస్తానని, వినియోగదారులకు విద్యుత్ విషయంలో కిందిస్థాయిలో పరిష్కారం కాని, ఎటువంటి సమస్యలు ఉన్నా తనను నిరభ్యంతరంగా సంప్రదించవచ్చని తెలిపారు. ఉద్యోగులందరూ సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ రామస్వామి, సెక్రటరీ శ్రీనివాస్, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఉపేందర్, కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్, రాజయ్య వినోద్ కుమార్ రవి, కృష్ణ, గుర్రం.శ్యాం కుమార్, సురేష్, మహేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డుపై రేకుల షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మినరసింహా స్వామి ఆలయంలో ఘాట్ రోడ్ మార్గంలో భక్తుల సౌకర్యార్థం రూ.5లక్షల వ్యయంతో చేపట్టే నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు. మహబూబాబాద్ జిల్లా దంతాల పల్లి గ్రామానికి చెందిన వంగ సోమిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఘాట్ రోడ్డు మార్గంలో ప్రయాణించే భక్తులకు ఎండాకాలం, వర్షాకాలం ఇబ్బందులు కలుగకుండా ఘాట్ రోడ్ మార్గంలో రూ.5లక్షల వ్యయంతో రేకులతో షెడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



ప్రజాపక్షం/రాయపర్తి: జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రాయపర్తి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వీరభద్ర శర్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ నుంచి శ్వేత మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. టోల్‌ఫ్రీ నంబరు 1098, 181, 14567, 1930 గురించి తెలిపారు. పోక్సో యాక్ట్, నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్ల పంపిణీ

ప్రజాపక్షం/రాయపర్తి: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సోమవారం ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి యువతకు క్రికెట్ కిట్లను అందచేశారు. స్థానిక యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌ను పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు లేతాకుల రంగారెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల మధూకర్‌రెడ్డి, మండల నాయకులు పెరటి యాదవరెడ్డి, గబ్బెట కొమురయ్య, గబ్బెట యాకయ్య, గూడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, కోల సంపత్, బాధ సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో 286 వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు!

ప్రజాపక్షం/ సంగెం: మండలంలో త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డు సభ్యుల స్థానాల రిజర్వేషన్ల వివరాలను మండల ఎన్నికల యంత్రాంగం అధికారికంగా ప్రకటించింది. మండలంలోని మొత్తం 286 వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, వార్డు సభ్యుల స్థానాల రిజర్వేషన్ల వివరాలు మండలంలో మొత్తం 286 వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల

కేటగిరీ పురుషులు మహిళలు మొత్తం

ఎస్టీ 34 26 60

ఎస్సీ 24 18 42

బీసీ 29 32 61

అన్ రిజర్వ్‌డ్ 56 65 123

మొత్తం 143 143 286

మొత్తం 286 వార్డు సభ్యుల స్థానాలలో పురుషులు, మహిళలకు సమానంగా 143 చొప్పున రిజర్వ్ చేయబడ్డాయి. ఈ రిజర్వేషన్ల వివరాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మండల ప్రజా పరిషత్ సంగెం ధృవీకరణతో ప్రకటించబడ్డాయి. త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున, గ్రామాల్లో రాజకీయ సందడి ప్రారంభమైంది.

## కల్యాణ లక్ష్మి చెక్కులు ఇందిర మహిళాశక్తి చీరలు పంపిణి



ప్రజాపక్షం/మంగపేట: మండలంలో రైతు వేదికలో సోమవారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణి ఇందిర మహిళా శక్తి చీరల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క 56 మందికి లబ్ధిదారులకు సుమారు 58 లక్షల రూపాయల చెక్కులను పంపిణి చేసి అలాగే మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిర మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభిచారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘంలో ఉన్నా ప్రతి మహిళకు ఇందిర మహిళా శక్తి చీర అందివ్వడం మహిళకు ఇచ్చే చీర ఇందిర పేరు పెట్టడం భారతదేశం మొట్ట మొదటి ప్రధాన మంత్రి ప్రతి మహిళకు ఇందిరా గాంధీకి ఉన్నా ధైర్యం పట్టుదల సంకల్పం ఈ చీర కట్టుకొన్న మహిళకు గుర్తు రావాలని ఇందిర మహిళా శక్తి పేరు పెట్టడం జరిగింది అలాగే మహిళా గ్రూపు సంఘంలో ఉండి మృతి చెందితే బ్యాంకులో రెండు లక్షల వరకు మాపి అదే మహిళా యాక్సిడెంట్ రూపంలో జరిగితే పది లక్షల వరకు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. వాటిని సక్రమంగా నిర్వహించి ఆర్థికంగా ఎదగాలి మండల సమాఖ్యకు అద్దెకి బస్సును కొని ఇవ్వడం ఇవ్వడం ప్రతి నెల రూపాయలు ప్రభుత్వం మండల సమాఖ్యలో జమ చేయడం మహిళలను ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అంగన్వాడీ లో ఇకనుంచి ముఖ్యమంత్రి రేవంత్ రోజుకో గుడ్డు ప్రోటీన్స్ అల్పాహారం భోజనంసన్న బియ్యంతో అందిచబోతున్నామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్ మార్కెట్ చైర్మన్ రేగా కళ్యాణి తహసీల్దార్ తోట రవీందర్, ఎంపిడిఓ బద్రు నాయక్, ఏపీఎం శ్రీనివాస్, మైల జయరాం రెడ్డి, గుమ్మడి సోమయ్య, పాల్గొన్నారు.

## వరియోగుల మురళీకృష్ణ స్వామికి పరామర్శ



ప్రజాపక్షం/ఖిలావరంగల్: వరంగల్ నగరంలోని ప్రాచీనమైన అతి పురాతనమైన శ్రీ గోవిందరాజుస్వామి(గుట్ట) దేవాలయ అర్చకులు వరయోగుల మురళీకృష్ణ స్వామి గత వారం రోజుల క్రితం జనగామ జిల్లా రఘునాథపల్లి దగ్గర నడికొండ శివారు బస్సుల్లో ప్రయాణిస్తున్న సందర్భంగా జరిగిన ప్రమాదంలో మురళీకృష్ణ స్వామి తీవ్రంగా గాయపడి తన ఎడమ కాలును తీసివేయడం జరిగింది. కాలు పూర్తిగా తొలగించిన విషయాన్ని తెలుసుకొని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసి చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్, రాష్ట్ర పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు వరయోగుల సురేష్ వెళ్ళి పరామర్శించారు. అతి నిరుపేద కుటుంబం చిన్న పిల్లలు గల మురళీకృష్ణ స్వామికి ప్రమాదంలో కాలు పోవడం చాలా దురదృష్టకరమని వారి కుటుంబానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీ ఆదుకోవాలని అన్నారు. పరామర్శించిన వారిలో శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, గోవికాస తరంగిణి సభ్యులు అడ్వకేట్ జేఏసి నాయకులుశ్యామ్ కృష్ణ రూ.10వేల ఆర్థికసాయం అందించారు.

## పట్టణంలో గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ఏర్పాటు



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట పట్టణంలో గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ఏర్పాటు చేయాలని జాతీయ ఎస్‌టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ నర్సంపేట పట్టణ సమీపంలోని ఎస్‌టి కాలనీ లోని గిరిజన బాలుర వసతి గృహాన్ని ప్రభుత్వ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో కేవలం రెండు ఆశ్రమ పాఠశాలలు ఉండడం బాధాకరమైన విషయమన్నారు. నర్సంపేట ప్రాంతంలో బాలురకు గిరిజన వసతి గృహం ఉంది కానీ ఆశ్రమ గిరిజన పాఠశాల లేకపోవడం అనేది రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థపై ఏ విధంగా చిత్తశుద్ధితో ఉందో అర్థం అవుతుందన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు చదువుకోడానికి పాఠశాలకు వెళ్లాలంటే కనీసం రెండు నుంచి మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ పోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నర్సంపేట లో బాలుర ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి జి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయపర్తి చంద్రయ్య మృతిచెందగా మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చంద్రయ్య మృతి గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, ఎల్లయ్య, మోహన్‌రావు, ప్రభాకర్,పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/ఖానాపూర్: నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రాగంపేట గ్రామంలో చంద్రలేఖ, అరుణోదయ, వివో సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, గ్రామ కార్యదర్శి మాలతిలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వివోఏ వరంగటి రజిత, గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్, గ్రామ ఉప సర్పంచ్ మీసం రవీందర్, ఏపూరి సంపత్, ఎలగందుల దేవేందర్, ఏనుగుల అనిల్, ఎల్లాచారి, పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ

ప్రజాపక్షం/నెక్కొండ: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీలో ఎటువంటి గందరగోళం ఉండదని, రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు చీరలు తప్పక అందుతాయని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి స్పష్టం చేశారు. నెక్కొండ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి చీరలు అందేలా పర్యవేక్షణ చేస్తామని హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల గౌరవాన్ని కాపాడే దిశగా ఈ కార్యక్రమాన్ని పెద్దయెత్తున అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇందిరమ్మ చీరల ప్రత్యేక అధికారి బరుగు శ్రీనివాస్, రాపాక కిరణ్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, నర్సంపేట కోర్టు ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి చీరల పంపిణీ

ప్రజాపక్షం/రాయపర్తి: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో తహసీల్దారు, గ్రామ ప్రత్యేకాధికారి ముల్కనూరి శ్రీనివాస్ పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళలను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్, సీసీ యాదగిరి, సీఏలు శ్రీలత, హసీనా, పుష్ప, మయూరి, అనిత, జలజ, సంధ్య, యాకయ్య, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు మచ్చ రమేశ్, ఎండీ మహ్మద్, ఎండీ ఉస్మాన్, గారె బిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాపక్షం/మహదేవపూర్: డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై పవన్ కుమార్,శశాంక్‌లు అన్నారు.సోమవారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు లారీ డ్రైవర్లుకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే డ్రైవర్లకు పూర్తిస్థాయి అవగాహన లేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవర్లు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు.మద్యం సేవించి, అతి వేగంగా వాహనాలు నడపరాదని అన్నారు.డ్రైవర్లు తగినంత నిద్ర తీసుకుని ఆరోగ్య నియమాలతో పాటు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.నియమాలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాపక్షం/నర్సంపేట: స్థానిక రిజర్వేషన్లు శాస్త్రీయ బద్ధంగా లేవని, దీంతో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో అనుమాల రమేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అందుకోసం తమ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉన్నాయని, కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆచరణలో విఫలమై బిసిలకు తీరని ద్రోహం చేశాయని మండిపడ్డారు. బిసి రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉండగానే ఎటు తేలకుండానే ఎన్నికలకు వెళ్లడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు గుర్రం రవి ,అకుల రాజేందర్ ,దండు సమ్మయ్య ,కేశెట్టి సూరయ్య,పాల్గొన్నారు.



## నస్తీపూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/హత్నూర :** హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో గ్రామ సమైక్య సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం ఇదిరమ్మ చీరల పంఫిణి చేశారు. నస్తీపూర్ మహిళా సంఘం లో197 మంది సభ్యులుండగా సోమవారం 109 మంది సభ్యులకు సంప్రదాయసంస్కృతి ప్రకారం ప్రతి ఒక్కరికి బోట్టు పెట్టి చీరలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్య, మాట్లాడుతూ మిగత సభ్యులకు కూడా త్వరలో ఇందిరమ్మ, చీరలు పంపిణి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రీనివాస్ అద్యక్షురాలు, స్వప్న కార్యదర్శి మౌనిక కోశాధికారి అక్షయ, వివోఏ ప్రవీణ్ గ్రూప్ లీడర్లు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## చీరల పంపిణీ ఎన్నికల స్టంట్

### ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర నేత దేవి రవీందర్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి చీరల పంపిణీ చేపట్టినట్లు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ విమర్శించారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు, సీనియర్ నేత తాటికొండ మధుసూధన్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి రెండు ఏండ్లు అవుతున్నా మహిళలకు చీరలు ఇవ్వని కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళల ఓట్లు దండుకోవడానికి పంపిణీ చేపట్టినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండగలను దృష్టిలో పెట్టుకొని పేదలకు బట్టలు పంపిణీ చేసి ఆత్మగౌరవంగా పండగలు జరుపుకునేలా చేసినట్లు గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు తిరగబడతారనే భయంతో చీరలు పంపిణీ చేసి బుజ్జగించే ప్రయత్నం తప్ప మరొకటి కాదని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం పండగల పేరు మీద పంపిణీ చేస్తే సీఎం రేవంత్ రెడ్డి పార్టీ అధినేతలు సోనియా, రాహుల్ మెప్పు కోసం ఇందిరా గాంధీ పేరుపై పంపిణీ చేపట్టినట్లు ఎద్దేవా చేశారు. సొంత డబ్బులతో ఇందిరాగాంధీ పేరు పెట్టుకుంటే తమకు అభ్యంతరం లేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా సొంత డబ్బ కొట్టుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వారు గుర్తు చేశారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### మహిళా శక్తి పథకానికి శ్రీకారం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు ఇందిరా మహిళా స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ మండలంలో సోమవారం రేగోడు ,టేగోడు అల్లాదుర్గం మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మెదక్ ఆర్డీవో రమాదేవి జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మి శేషారెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిగా పాల్గొని ఇందిరమ్మ చీరలు పంపించేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు 500 కోట్లు రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా అందించామన్నారు. ఉచిత విద్యుత్,500 రూపాయలకు గ్యాస్ సబ్సిడీ 13 కోట్ల రూపాయలను లక్ష 26 వేల కుటుంబాలకు అందించామన్నారు. జిల్లాలో 9,000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, మహాలక్ష్మి ద్వారా మహిళకు ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాను మహిళల అందించి వారిని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీతో పండుగ వాతావరణం, నెలకొందని చెప్పారు.మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే కార్యక్రమం కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఉత్సవంలా పండుగలా ఊరూరా నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. అనంతరం అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.. పాటించమని చెబుదాం

### ట్రాఫిక్ నిబందనలు మన కుటుంబానికి రక్షా

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లా ఎస్పీ పరితోష్ షంకజ్ ఆదేనుసారంగా సోమవారం ఉదయం సంగారెడ్డి టౌన్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ రెడ్డి సిబ్బదితో కలిసి హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించుకుండా విధులకు హాజరవుతున్నపోలీసు సిబ్బందికి ఫైన్ విధించడం జరిగింది. ఈ సందర్భగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ముందుగా ట్రాఫిక్ నిబందనలు పోలీసులుగా మనం పాటించి ఇతరులకు చెప్పాలని అన్నారు. ఇటీవల కాలంలో అనేక మంది పోలీసులు హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ఒక చిన్న తప్పిదం కుటుంబాన్ని రోడ్డున పడేసీ పరిస్థితి తీస్తుందన్నారు. హెల్మెట్ తలకు మాత్రమే కాదు మొత్తం కుటుంబానికి రక్షణ ఇస్తుందని అన్నారు. విధిగా హెల్మెట్ ,సీట్ బెల్ట్ దరించి ట్రాపిక్ నిబందనలు పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వాహనాదారులు విధిగా ట్రాపిక్ నిబందనలు పాటించి హెల్మెట్ సీట్ బెల్ట్ ధిరించాలని మద్యం సేవించి వాహనాలను నడపరాదని అన్నారు. అతివేగం ఆనందాన్ని వ్వోచ్చు కానీ అదే వేగంతో ప్రమాదానికి దారి తీయవచ్చు అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు , నడుపుతూ పట్టపిడితే సంబందిత వాహన యాజమానులు ,తల్లిదండ్రులపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి




**ప్రజాపక్షం/ సదాశివపేట :** అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. మొన్న పడ్డ ఆకాల వర్షాలకు వరి, మిరప, పత్తి పంటలను పూర్తిగా నష్టపోయాలని నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం, అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకురాలు టి.బుజమ్మ, ఎం, గంగమ్మ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో బాధలు పడి పండించిన ఏకాదశి పుణ్యమా అని చెప్పిన పూర్తిగా దెబ్బతిన రైతులకు కోలుకొని విధంగా నష్టం జరిగింది.

ఈ దేశంలో అన్నిటికి ధరలు నిర్ణయిచుకునే హక్కు ఉంది రైతాంగానికి ఎక్కడ చూసిన అన్యాయం జరుగుతుంది.ఏ ప్రభుత్వ కూడా ఆదుకోవడానికి ముందుకు రావడం లేదు. ఎన్నికల సమయంలో పట్టించుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడు విపలమవుతునూ ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించ వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ ,పూలమ్మ లంబాడి శాంతమ్మ, సాదిక్ అలీ దేవిబాయి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రోజు వాహనాల తనిఖీలు తప్పనిసరి

### జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు ఐపీఎస్

**ప్రజాపక్షం/కొల్చారం :** మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ఆవరణ పరిశుభ్రతపై సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పనితీరు గురించి కూడా ఎస్‌హెచ్‌ఓ నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ సాయంత్రం వాహనాల తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. విధుల పరంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి సంసిద్ధతతో ఉండాలని, మండలాలు, గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో రూరల్ సీఐ జర్జ్, కొల్చారం ఎస్సై అహ్మద్, మోహినొద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పిసిసి చీఫ్‌ను కలిసిన సిద్దిపేట డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ బాధ్యతలు అప్పగించినందుకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాగా జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టించి పనిచేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులను కలిసి ఆమె కృతజ్ఞతలు తెలపగా, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నస్కల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల వ్యాప్తంగా సోమవారం ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నిజాంపేట మండలం తో పాటు నస్కల్, నంద గోకుల్, చల్మెడ, రాంపూర్ గ్రామాల్లో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఎన్నో పథకాలు తీసుకువచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామాల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యదర్శి మమత, హేమలత, నాగరాణి, నాతి లక్ష్మా గౌడ్, దేశెట్టి సిద్ధిరాములు, లింగం గౌడ్, దేశెట్టిలింగం, మద్దికుంట శ్రీనివాస్, మెట్టు వెంకట్, రాజు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/రామాయంపేట :** అప్పుల బాధ భరించలేక ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నింగరమైన బాలేష్ (26) బతుకుదెరువు కోసం గతంలో విదేశాలకు వెళ్లాడు. కుటుంబ అవసరాలకు చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై గ్రామంలోని ఓ వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని తనువు చాలించాడు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబీలు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. పోలీసులకు సమాచారం అందించడగా ఎస్ఐ బాల్‌రాజ్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పంచనామ చేశారు. మృతుని కుటుంబీకుల పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి బార్య, కుమారుడు ఉన్నారు.

# ప్రభుత్వప్రి మెట్రిక్ స్కాలర్షిప్స్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు తాహసీల్దార్ నాగభవాని



**ప్రజాపక్షం/గూడూరు:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న ప్రీమెట్రిక్ స్కాలర్షిప్స్ ను సద్వినియోగం చేసుకోవాలని గూడూరు మండల ల తాహశిల్దార్ నాగభావని తెలిపారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తాహశిల్దార్ నాగభావాని అధ్యర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహశి ల్దార్ నాగభావాని మాట్లాడుతూ ప్రీమెట్రిక్ స్కాలర్షిప్స్ పై అవగాహన సదస్సు జరిగింది.ఐదవ తరగతి నుండి 8 వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సి బాలురకు సంవత్సరానికి 1000 బాలికలకు 1500 8 9 10 తరగతులకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు డేస్కాలర కైతే 3500 హాస్టల్స్ లో ఉన్న వారికి 7 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్నట్లు తెలిపారు.ఈ స్కీంకు సంబంధించిన అర్హతలుగా ఆదాయం ద్రువీకరణ పత్రం 5 నుండి8 వ తరగతి వరకు రెండు లక్షలు మించ కూడదని 9 నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 2 లక్షల 50 వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం బ్యాంక్ అకౌంట్ పత్రాలను విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కేటాయించిన లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ఆకార్యక్రమంలో మండల విద్యాధికారి రవికుమార్ హెచ్ఎం ఎన్ పాల్గొన్నారు.

# సిపిఎంతోనే గ్రామ అభివృద్ధి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** నిరంతరం ప్రజలతో జీవించే ప్రజా నాయకుడు పసర సిపిఎం పార్టీ అభ్యర్థి గొంది రాజేష్ దేవేంద్రలను పసర గ్రామ ప్రజలు ఆదరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు సోమవారం సిపిఎం పార్టీ పసర గ్రామ విస్తృత స్థాయి సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిందని ఆయన తెలిపారు పసర గ్రామంలో గత 40 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడిందని ఆయన తెలిపారు పసర గత 30సంవత్సరాలు సిపిఎం పార్టీ సర్పంచిగా గెలిచి గ్రామ అభివృద్ధి కుంటుపడిందని పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వీర్యం అయ్యిందని వాటర్ ప్లాంట్ మూసివేశారని అన్నారు ప్రజలకు ఏ కష్టం వచ్చిన సిపిఎం సర్పంచ్లు అందుబాటులో వుంటారని అన్నారు కాంగ్రెస్ కు మరోసారి అధికారం అప్పజేప్పితే గ్రామ అభివృద్ధి మరో20 సంవత్సరాలు వెనుకపడుతుందని అన్నారు సిపిఎం పార్టీ అభ్యర్థి రాజేష్ దేవేంద్రలను గెలిపించడం ద్వారా గ్రామ ప్రజలు తమ హక్కులు సాధించుకోవచ్చని పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెనుక కొట్టవచ్చని తెలిపారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పొదిళ్ల చిట్టిబాబు జిల్లా కమిటి సభ్యులు సోమ మల్లారెడ్డి తీగల ఆగిరెడ్డి మండల కమిటి సభ్యులు మురళి సూర్యనారాయణ ఉపేంద్ర చారి పురుషోత్తం రెడ్డి రాజేశ్వరి కవిత శ్రీనివాస్ సువర్ణ ధర్మరెడ్డి అది రెడ్డి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద విద్యార్థులకు చేయూతనందించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు:** నిరుపేద విద్యార్థులకు ప్రతీ ఒక్కరూ తమవంతుగా చేయూతనందించాలని యాదవ చైతన్య వేదిక మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బత్తుల యాకయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని స్నేహ నివాస్ నిలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు యాభై కిలోల బియ్యం, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ స్నేహ నివాస్ నిలయంలో సుమారు 40మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి ప్రతీ ఒక్కరూ అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ నివాస్ సిస్టర్స్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేసి ఎన్నికలకు వెళ్ళండి

ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్



**ప్రజాపక్షం/గూడూరు:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని తార్వాత స్థానిక ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ఎన్నికలకు వెళ్లాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐయు పార్టీ మండల కమిటి సమావేశం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూకల ఉపేందర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద జీవో నెంబర్ 46 ను జారి చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ప్రయత్నం చేస్తుందని ఆ జీవో వలన బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇంచిన డిక్లరేషన్ కు కట్టుబడే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని ఆయన సూచించారు. రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లి బీసీల కు న్యాయమైన డిమాండ్ అమలు పరచకుండా 46 వజీవో తీసుకురావడం బీసీ సమాజాన్ని నిర్వీర్యం చేయడమై అని ఆయన అన్నారు.ఈజీవో ప్రకారం మహబూబాబాద్ జిల్లా లో 486 సర్పంచ్ స్థానాలు నుంచి అందులో 26 శాతం ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 115 సీట్లు బీసీలకు ఇవ్వాలి కానీ కేవలం 19 సీట్లు మాత్రమే కేటాయించారని అవి కూడా బీసీలు తక్కువ ఉన్న గ్రామాలకు ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. గూడూరు మండల లో 41 గ్రామపంచాయతీలు ఉంటే అందులో ఒక్కటి కూడా బీసీలకు ఎస్సీలకు కేటియించడం లేదని 10 జీపీలు జనరల్ కు కేటాయించడం జరిగిందని అందులో ఒక్కటి రెండు గ్రామాలకు బీసీలు లేని గ్రామాలుగా ఎంపిక చేశారని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం జారి చేసిన జీవో నెంబర్ 46 రద్దు చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు బంధాల వీరస్వామి కటకం బుచ్చిరామయ్య గుండగాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దళారుల దందా తూకంలో మోసం...రైతులకు శాపం

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లాలో పత్తి దళారుల దందా కొనసాగుతుంది. కానీ సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం వలన దళారులు గ్రామాలలో పత్తిని కొనుగోలు చేస్తున్నారు. రైతులకు తూకంలో మోసం చేస్తూ రైతులకు శాపంగా మారుతుంది. ప్రభుత్వం పెట్టిన రేటు కన్నా తక్కువ రేటుతో పత్తిని కొనుగోలు చేస్తూ దళారులు రైతులను మోసం చేస్తున్నారు. ప్రతి రోజు గ్రామాలలో దళారులు అక్రమ కాంటాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన పత్తి మార్కెట్లలో రైతులు పత్తిని అమ్ముకోకుండా రైతులకు అడ్డుపడి దళారులు రైతుల వద్ద పత్తిని ఇష్టమొచ్చిన రేటుకు కొంటూ ప్రతి రోజు ఒక లోడు నుండి దాదాపు 5 నుండి 6 లోడ్ల పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇలా గ్రామాలలో దళారుల దందా జోరుగా సాగుతుంది. ఇప్పటి వరకు కూడా మార్కెట్ నుండి అధికారులు రాకపోవం వల్లనే దళారులు గ్రామాలలో ఇష్టం వచ్చినట్లు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా రైతులను మోసం చేయకుండా దళారులపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా దళారుల వద్ద నున్న కాంటా బాట్లను కూడా వారి వద్ద నుండి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని పత్తి రైతులు కోరుతున్నారు.

# పిటి వారెంట్ ద్వారా ఎగ్జిక్యూట్ చేసిన పోలీసులు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పస్రా పోలీస్ పరిధిలో 2023 వ సంవత్సరములో న మోదయిన క్రై ం నెం 80/2023యూఎస్ 420 ఐపిసి సెక్షన్66డిఐటి యాక్ట్ నందు న మోదయిన కేసులో కోర్ట్ లో కేసు నడుస్తుండగా ట్రయల్స్ కి రాకుండా గత సంవత్సర కాలంగా తప్పించుకొని తిరుగుతూ జార్ఖండ్ రాష్ట్రములోని గిరిడ్ జిల్లా లొని సైబర్ పోలీస్ స్టేషన్ నందు నమోదయినాకేసులో అరెస్ట్ అయ్యి గిరిడ్ జిల్లా జైలు లో వున్న చోట్టి మండల్ గోవిందా మండల్ అను అతని మీద ఎన్ బి డబ్ల్యూ వారెంట్ జారీ అవ్వటం వలన అతని కోసం పస్రా పోలీసులు ఝార్ఖండ్ వెళ్లి పిటి వారెంట్ ద్వార ఎన్బిడబ్ల్యూ ని ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది ఝార్ఖండ్ కి వెళ్లి పిటి వారెంట్ ద్వారా ఎన్బిడబ్ల్యూ ని ఎగ్జిక్యూట్ చేసిన పస్రా పోలీసులను ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ అభినందించారు.

# ప్రైవేట్ స్కూళ్లలో దోపిడీ దందా తల్లిదండ్రుల ఆగ్రహం

అర్హత లేని వారితో విద్యాబోధన



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలోని పలుచోట్ల ప్రైవేట్ స్కూళ్లలో దోపిడీ దందా మళ్లీ వెల్లడి కావడంతో తల్లి దండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు విద్యా సంవత్సరం మధ్యలోనే ఏకపక్షంగా ఫీజులను పెంచడం పుస్తకాలు యూనిఫార్మ్ పేరుతో అధిక ధరలు వసూలు చేయడం బస్సు ఛార్జీలను రెట్టింపు చేయడం వంటి పద్ధతులు కొనసాగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు తల్లిదండ్రులు వివరాల ప్రకారం సాధారణంగా మార్కెట్లో తక్కువ ధరకు దొరికే పుస్తకాలు నోట్బుక్స్ యూనిఫార్మ్లు కూడా స్కూల్ కంపల్సరీగా కొనాలని ఒత్తిడి తెస్తున్నారట మార్కెట్ ధర కంటే రెండింతలు మూడింతలు పలికే విధంగా ధరలు నిర్ణయించడం తల్లిదండ్రుల్ని ఇబ్బందులక్కి నెట్టేస్తుందని వాపోతున్నారు విద్యను వ్యాపారంగా మార్చి పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు అని పలువురు మండిపడుతున్నారు కనీసం విద్యా అర్హత లేని వారితో బోధిస్తూనానరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇక స్కూల్ బస్సుల విషయానికి వస్తే పాత వాహనాలు భద్రత ప్రమాణాలు లేకున్న బస్సు ఛార్జీలు మాత్రం భారీగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు బస్సు ఫీజులు మాత్రం పెంచడం అర్థరహితం అని వారు అంటున్నారు స్కూల్ బస్సులో పరిమితికి మించి పిల్లలను కూర్చోబెడుతున్నారని విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఒకరి మీద ఒకరిని కూర్చోబెడుతున్నారని విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు ఈ నేపథ్యంలో ప్రైవేట్ స్కూళ్ల పై పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఫీజులు నియంత్రణ కమిటీలు సక్రమంగా పనిచేయాలని తల్లిదండ్రులపై భారం తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు విద్యపై దోపిడీ నడవకుండా అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మొద్దులగూడెంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పస్రా గ్రామ పంచాయితీ పరిధిలోని మొద్దులగూడెంలో సోమవారం రోజున ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది ప్రభుత్వం అందిస్తున్న చీరలను గ్రామంలోని అర్హులైన మహిళలకు బాధ్యత వహించిన అధికారులు స్థానిక నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు వాసం శ్రావణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు గ్రామ పెద్ద చింతపండు లక్ష్మీ నారాయణ కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఇర్ప విజయ బర్ల కిరణ్ రెడ్డి మహిళా సంఘ వీఓలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు చీరలు పంపిణీ కావడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా మరింత ఉపశమనాన్ని కల్పిస్తామని స్థానిక నేతలు తెలిపారు విజయవంతం కావడానికి గ్రామ యూత్ మహిళా సంఘ సభ్యులు సహకారం అందించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు:** మచ్చర్ల గ్రామంలో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన మాజీ ఎంపి సీతారాం నాయక్ మాట్లాడుతూ గిరిజన ఆదివాసి కుటుంబంలో పుట్టి బ్రిటిష్ వారిని తన ఉక్కు సంకల్పంతో ఎదిరించడమే కాకుండా ఆదివాసి కుటుంబాలకు అండగా నిలబడి వారికి ఆరాధ్యదైవంగా ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

# కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే బిసిలు

బిసి జెఎసి కన్వీనర్ కట్ల విష్ణు

**ప్రజాపక్షం/గూడూరు:** 42 శాతం బిసిల రిజేర్వేషన్ కల క లగానే మిగిలిపోతుందని బిసి లు కేవలం ప్రజాప్రతినిధులకు ఓటు బ్యాంక్ గాని కనిపిస్తూన్నారని బీసీ జేఏసీ కన్వీనర్ కట్ల విష్ణు వాపోయారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర బీసి జేఏసీ పిలుపుమేరకు గూడూరు బీసీ నాయకులు మహబూబాబాద్ కలెక్టరెట్ కార్యాలయానికి చేరుకోని స్థానిక సం స్థల అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన స్థానిక సంస్థల రిజేర్వేషన్ జీవో నెంబర్ 46 బీసీల గొంతు తడి గుడతో కోసిందని ఆ జీవో వల్ల గూడూరు మండలంలో ఒక్కటంటే ఒక్క గ్రామ పంచాయతీలో కూడా బీసీలకు సర్పంచ్ సీటు కేటాయించలేదని అన్నారు. కనీసం గ్రామాలలో వార్డు మెంబర్ కూడా బీసీలకు రాలేదని ఈ జీవో నెంబర్ 46 బీసీలకు నాయకత్వం పట్ల గుదిబండగా ఉరిగాడుగా మారిందని ఆయన అన్నారు. జనాభా తమాషా ప్రకారం బీసీలకు కనీసం ఐదు గ్రామ పంచాయతీలైన రిజర్వుకావాలలి కానీ కనీసం ఇక్కడ వార్డు మెంబర్ కే కూడా దిక్కులేని పరిస్థితి ఉందని కావున బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకోళ్లి న్యాయం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మేడుల మంజుల రాజేందర్ గండి వీరేందర్ సట్ల ప్రభాకర్ మండల జేఏసి నాయకులు నూకల సరేందర్ నూకల ఉపేందర్ నామని సదానందం ఆవుల అశోక్ మంజుల యాకయ్య వాడిక వెంకన్న పోతరాజు రవి వంగపల్ల మల్లేష్ మండల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీపం అంటుకుని ఇంట్లో వస్తువులు దగ్ధం

**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాల కాలనీకి చెందిన కడెం మల్లికాంబ రోజు వారి లాగే సోమవా రం దేవుడికి దీపం వెలిగించింది. ప్రమాదవశాత్తు దీపం అంటుకొని ఇంట్లోని నగదు, దుస్తులు, బీరువా, బియ్యం, పత్రాలు, విలువైన వ స్తువులు దగ్ధమయ్యాయని బాధితురాలు మల్లికాంబ బోరున విలపించింది. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మల్లికాంబ కోరారు.

